News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :282 | ఖమ్మం | మంగళవారం, నవంబర్ 26, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## 28 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి
# 28 రూపాయలు కూడా తీసుకు రాలేదు

- సీఎం పెళ్ళికి వెళ్తున్నారో... ఏమో కానీ తెలంగాణకు ఏమీ తీసుకు రాలేదని విమర్శ
- నిధులు తీసుకు రాకపోతే ప్రశ్నించడం తమ బాధ్యత అని వ్యాఖ్య
- మేం ఢిల్లీ నేతలకు గులాం గిరీ చేయడం లేదన్న కేటీఆర్



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు 28 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ అక్కడి నుంచి 28 రూపాయలు కూడా తీసుకురాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పెళ్లికి పోతున్నారో... పేరంటానికి పోతున్నారో... చావుకు పోతున్నారో కానీ... తెలంగాణకు ఏమీ తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణకు నిధులు తీసుకురాకపోతే ప్రశ్నించడం తమ బాధ్యత అన్నారు.తాను ఢిల్లీలో దాక్కున్నానని కాంగ్రెస్ నేతలు చేసిన విమర్శలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈడీ దాడుల నుంచి తప్పించుకోవడానికి ఫైవ్ స్టార్ హెటల్ లో చీకట్లో కాళ్లు పట్టుకున్నది ఎవరో అందరికీ తెలుసునని ఎద్దేవా చేశారు.

వివరాలు 2లో..



# రూ.100 కోట్లు మాకొద్దు

### ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయొద్దని అదానికి లేఖ రాసినం
### కేసీఆర్‌లాగా మేము వంగివంగి దండాలు పెట్టం

పెట్టుబడులు పెట్టేవారికి అప్పనంగా ఆస్తులు కట్టబెట్టడం ఉండదు
చట్టప్రకారం, నిబంధనల ప్రకారం టెండర్లు ఇవ్వడం సాధారణం
కేటీఆర్ జైలుకెళ్లాలని తహతహలాడుతుండు
మేం ఎన్నిసార్లైనా ఢిల్లీకి పోతం
రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రాన్ని అడుగుతం
అనవసర వివాదాల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దు
సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

## కవిత జైలుకెళ్లింది మీ చెల్లెకే సీఎం ఛాన్స్!
### అదే జరిగితే కేటీఆర్ కంటే ముందే కవిత సీఎం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో 2024, నవంబర్ 25న

## పట్నం పిటిషన్‌పై హైకోర్టులో
# ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్

తెలంగాణలో సంచలనం సృష్టించిన లగచర్ల దాడి ఘటనలో బొమ్రాస్‌పేట పోలీసులు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తెలంగాణలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై

వివరాలు 2లో..




# ఆర్‌జీవీ ఎక్కడ...?

- అరెస్టు భయంతో ఆర్‌జీవీ అదృశ్యం.. ఆయన ఇంటి వద్ద వేచి చూస్తున్న పోలీసులు!
- విచారణకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న వర్మ
- అరెస్ట్ చేసేందుకు సిద్ధమయిన పోలీసులు
- హైదరాబాద్‌లోని ఆయన ఇంటికి వెళ్లగా.. అదృశ్యమైన ఆర్‌జీవీ

వివరాలు 2లో..



## అదానీ రూ.100 కోట్లు తిరస్కరించిన రేవంత్ రెడ్డి...
### స్పందించిన హరీశ్ రావు

- దావోస్‌లో రూ.12,400 కోట్ల ఒప్పందాలు చేసుకున్నారని గుర్తు చేసిన హరీశ్ రావు
- అదానీకి డిస్కంలను అప్పగించి ప్రైవేటీకరించేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శ
- రాహుల్ గాంధీ అవినీతిపరుడు అంటున్న అదానీతోనే రేవంత్ దోస్తీ చేస్తున్నాడన్న హరీశ్ రావు



:యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి గౌతమ్ అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు. దీనిపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన 100 కోట్ల నిధులను

వివరాలు 2లో..

## పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం..
# విపక్షాల రచ్చతో వాయిదా

- ప్రతిపక్ష ఎంపీల నినాదాల మధ్య ఉభయ సభలు రోజంతా వాయిదా
- బుధవారం తిరిగి ప్రారంభమవనున్న సమావేశాలు
- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం విరామం

పార్లమెంట్ శీతాకాల సమావే శాలు ప్రారంభమయ్యాయి. విపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రొసీడింగ్స్ మొదలయ్యాయి. అయితే అదానీ లంచం వ్యవహారంపై చర్చ చేపట్టాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంతో ఉభయ సభలు ఒక రోజంతా వాయిదా పడ్డాయి. దీంతో



వివరాలు 2లో..

## భవనాలు.. లేఅవుట్ల అనుమతులు సులభతరం
### డిసెంబరు 31 నుంచి సింగిల్ విండో విధానం
### పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



భవనాలు, లేఅవుట్ల అనుమతులను సులభతరం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఐదు అంతస్తుల వరకూ నిర్మాణాలకు లైసెన్సుడ్ సర్వేయర్ ద్వారా అనుమతులిచ్చే కొత్త విధానాన్ని మొదటిసారి ప్రవేశపెట్టింది. దీనివల్ల 95% మంది ప్రజలకు అనుమతుల కోసం పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల చుట్టూ తిరిగే బెడద తప్పుతుందని

వివరాలు 2లో..

## లగచర్ల ఘటనలో అరెస్టైన అమాయకులను విడిపించాలని రేవంత్ రెడ్డిని కోరుతా

- సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల బాధితులను కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్
- ఈ కేసులోని అమాయకులను విడుదల చేయాలని విజ్ఞప్తి
- ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకు వెళతామని వెల్లడి



వివరాలు 2లో..

# డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌కు నివేదిక అందించిన కవిత

- బీసీ కులగణన గురించి 35 పేజీల వినతిపత్రం ఇచ్చిన కవిత
- కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని కవిత డిమాండ్
- డెడికేటెడ్ కమిషన్ స్వతంత్రంగా పని చేయాలన్న కవిత

వివరాలు 2లో..



## జగన్ ఇచ్చిన అనుమతులు
# రద్దు చేయండి



వివరాలు 2లో..

- అదానీతో జగన్ చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలన్న షర్మిల
- అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారమన్న షర్మిల
- అర్ధరాత్రి అనుమతులు ఇవ్వడంపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్

## రఘురామరాజు కస్టోడియల్ టార్చర్ కేసు.. సుప్రీంకోర్టులో విజయపాల్‌కు ఎదురుదెబ్బ

- కస్టడీలో ఉన్న రఘురామరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగం
- ఈ కేసులో ఇప్పటికే విజయపాల్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ
- కేసును కొట్టివేసేందుకు తాజాగా సుప్రీంకోర్టు నిరాకరణ

వివరాలు 2లో..



# అదానీ రూ.100 కోట్ల విరాళం మాకొద్దు

హైదరాబాద్: ప్రముఖ వ్యాపారవేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీపై అమెరికాలో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న స్కిల్ యూనివర్శిటీకి గౌతమ్ అదానీ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని ప్రభుత్వం తిరస్కరించింది. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో 2024, నవంబర్ 25న సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కిల్ యూనివర్శిటీకి గౌతమ్ అదానీ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు ఆదివారమే (నవంబర్ 24) గౌతమ్ అదానీకి లేఖ రాశామని.. రూ.100 కోట్ల విరాళాన్ని స్కిల్ యూనివర్శిటీకి ట్రాన్స్ ఫర్ చేయొద్దని చెప్పామన్నారు. గౌతమ్ అదానీపై అవినీతి ఆరోపణలు వస్తోన్న నేపథ్యంలో విరాళాన్ని రిజెక్ట్ చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కిల్ వర్శిటీకి చాలా సంస్థలు నిధులివ్వటం జరిగిందని.. అలాగే సోషల్ రెస్పాన్సిబులిటీ కింద రూ.100 కోట్లు ఇస్తామని అదానీ గ్రూప్ చెప్పిందన్నారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఏ సంస్థ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు.. అదానీ గ్రూప్ నుండి కూడా మాకు ఒక్క రూపాయి రాలేదని తెలిపారు. వివాదాలు, ఆరోపణల నేపథ్యంలో అదానీ విరాళం మాకొద్దని ప్రభుత్వం లేఖ రాసిందని.. కావాలని మాపై కొందరు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దని కోరారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అదానీ గురించే చర్చ జరుగుతోందని.. అదానీ వ్యవహారాన్ని రాహుల్ గాంధీ మొదటి నుంచి ప్రశ్నిస్తూనే ఉన్నారని అన్నారు. అదానీకి టెండర్లు ఇవ్వడంపై స్పందిస్తూ.. చట్ట ప్రకారం, నిబంధనల ప్రకారం టెండర్లు ఇవ్వడం సాధారణమని అన్నారు.

# కవిత జైలుకెళ్లింది మీ చెల్లెకే సీఎం ఛాన్స్!

సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారు. జైలుకు వెళ్తే సీఎం అవొచ్చని ఆయన అనుకుంటున్నారు. కేసీఆర్ కుటుంబం నుండి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే కేటీఆర్ కంటే ముందు కవిత సీఎం అవుతారు. కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్కిల్ వర్శిటీకి గౌతమ్ అదానీ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరించినట్లు సీఎం తెలిపారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రతిదానికీ ఓ విధానం అంటూ ఉంటుందని.. అందుకు తగ్గట్టుగానే నిర్ణయాలు ఉంటాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్.. తలాతోక లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం రాజ్యాంగానికి లోబడి పని చేస్తుందని వివరిస్తూనే.. కేటీఆర్ కు కొత్త పేరు పెట్టారు.. ఇక నుంచి కేటీఆర్ కాదని.. సైకో రాం.. కేటీఆర్ పరిస్థితి.. కేటీఆర్ కే తెలియటం లేదంటూ మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. కేటీఆర్ పక్కన పని చేసే వాళ్లకే ఆయన చేష్టలు అర్థం కావటం లేదని.. ఏదో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడంటూ విమర్శలు చేశారాయన. ఈ సందర్భంలో కేటీఆర్ ను.. ఇక నుంచి సైకో రాం అని పిలుస్తాం అని.. ఆయనకు సైకో రాం అనే పేరు కరెక్ట్ అంటూ చురకలు అంటించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో మందిపై.. కొన్ని మీడియా ఛానెల్స్ పై నిషేధం విధించిన సంగతి గుర్తు లేదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉంటే ఒకలా.. ప్రతిపక్షంలో ఉంటే సైకోలా మాట్లాడుతున్నాడంటూ.. కేటీఆర్ కు.. సైకో రాం కరెక్ట్ పేరు అంటూ చురకలు అంటించారు సీఎం రేవంత్ రెడ్డి.

# భవనాలు.. లేఅవుట్ల అనుమతులు సులభతరం

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం భావిస్తోంది. భవనాలు, లేఅవుట్ల అనుమతులకు డిసెంబరు 31 నుంచి సింగిల్ విండో విధానం అమలు చేయనుంది. పట్టణ ప్రణాళిక విభాగంలో సంస్కరణల అమలుపై అధికారులు సమర్పించిన నివేదికను... పురపాలక, పట్టణాభివృద్ధిశాఖలపై సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు ఆమోదించారు. అధికారులు ఏడు బృందాలుగా పది రాష్ట్రాల్లో పర్యటించి ఆయా చోట్ల పట్టణ ప్రణాళిక విభాగాల్లోని ఉత్తమ విధానాలను ఈ నివేదికలో పొందుపరిచారు. సమావేశం అనంతరం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ విలేకరులతో మాట్లాడారు. తీసుకున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

ఐదు అంతస్తుల(15 మీటర్లు) వరకూ భవన నిర్మాణాలకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన లైసెన్సుడ్ సర్వేయర్ల ద్వారా అనుమతులిచ్చేలా నిర్ణయం తీసుకున్నాం. సర్వేయర్లే ప్లాన్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి రుసుములు చెల్లించిన వెంటనే అనుమతులొచ్చేలా ఏర్పాట్లు చేశాం. నిర్మాణం ప్రారంభించాక పునాదుల దశ ఫొటోలను సర్వేయర్లే అప్‌లోడ్ చేయాలి. అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడితే సర్వేయర్ లైసెన్సును రద్దు చేయడంతోపాటు క్రిమినల్ కేసులు పెడతాం.

రహదారుల విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారు అదే ప్రాంతంలో అదనపు అంతస్తులు నిర్మించుకోవడానికి ఇకపై టీడీఆర్ బాండు అవసరం లేదు. స్థలం కోల్పోయినట్లు అధికారుల ధ్రువీకరణ ఆధారంగా అనుమతులిస్తారు. వీరు వేరొక చోట చేపట్టే అదనపు అంతస్తుల నిర్మాణానికి టీడీఆర్ బాండు తప్పనిసరి.

భవన అనుమతులకు సంబంధించి సింగిల్ విండో(ఏక గవాక్ష) విధానం డిసెంబరు 31 నుంచి అమలులోకి వస్తుంది. రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్, ఎయిర్‌పోర్ట్, అగ్నిమాపక, మైనింగ్, రైల్వే, జలవనరుల శాఖల నుంచి మున్సిపల్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అనుమతులొచ్చేలా ఏర్పాట్లు చేశాం. ఆయా శాఖల సర్వర్లను మున్సిపల్ పోర్టల్‌కు అనుసంధానిస్తాం.

500 చదరపు అడుగులు దాటిన నివాస భవనాలకూ సెల్లార్ పార్కింగ్ అనుమతులివ్వాలన్న ప్రతిపాదనలను సీఎం ఆమోదించారు. 120 మీటర్ల కంటే ఎత్తయిన భవనాల సెట్ బ్యాక్ పరిమితిని 20 మీటర్లకు కుదిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎత్తయిన భవనాల్లో పార్కింగ్ పోడియాన్ని 5 అంతస్తుల వరకూ అనుమతించాలని సీఎం ఆదేశించారు. 10 అంతస్తుల కంటే ఎత్తయిన భవనాల్లో రిక్రియేషన్ కోసం ఒక అంతస్తు ఉండేలా అనుమతులివ్వాలన్న ప్రతిపాదనలనూ సీఎం ఆమోదించారు

ఇక నుంచి లేఅవుట్లలో 9 మీటర్ల వెడల్పులో రోడ్లు వదిలేలా వెసులుబాటు కల్పించాం.

# అదానీ రూ.100 కోట్లు తిరస్కరించిన రేవంత్ రెడ్డి... స్పందించిన హరీశ్ రావు

- మొదటి పేజి తరువాయి

వెనక్కి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు సరే, మరి అదానీ అవినీతి మీద రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్నారని, ఆ సమయంలోనే మీరు దావోస్‌లో అదానీతో రూ.12,400 కోట్ల ఒప్పందాలు చేసుకున్న సంగతేమిటి? అని హరీశ్ రావు ప్రశ్నించారు.అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి? నిలదీశారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడతామనే ప్రతిపాదనతో అదానీ వస్తే, తాము మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ అవినీతిపరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ (తెలంగాణ కాంగ్రెస్) రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో అదానీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తుంటే... అదే అదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని, ఇప్పుడు అదానీ అవినీతి బయటికి రాగానే మాట మార్చారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# ఆర్‌జీవీ ఎక్కడ...?

హైదరాబాద్‌లోని దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఇంటి దగ్గర హైడ్రామా నెలకొంది. ఆర్‌జీవీని అరెస్ట్ చేసేందుకు ఒంగోలు పోలీసులు ఆయన ఇంటికి వెళ్లారు. అయితే, వర్మ ఇంట్లో లేరని ఆయన సన్నిహితులు పోలీసులకు చెబుతున్నట్టు తెలిసింది. దాంతో పోలీసులు అక్కడే ఎదురుచూస్తున్నారు. ఆర్‌జీవీ ఎక్కడికి వెళ్లారనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. దీంతో అరెస్టు భయంతోనే ఆర్‌జీవీ అదృశ్యమై ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

కాగా, ఒంగోలు రూరల్ పీఎస్ లో విచారణకు వర్మ హాజరు కావాల్సి ఉంది. అయితే ఆయన విచారణకు హాజరు కాకపోవడంతో... ఆయనను అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ఇప్పుడు కనిపించకుండా పోయారు. కాగా, వైసీపీ హయాంలో ప్రతిపక్షనేతగా ఉన్న ప్రస్తుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఆర్‌జీవీ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడంపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఒంగోలులో నమోదైన ఈ కేసు విచారణకు ఆయన హాజరు కాలేదు. అరెస్టు నుంచి రక్షణ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కోర్టు తాము రక్షణ కల్పించలేమని చెప్పడంతో విచారణకు వచ్చేందుకు కాస్త సమయం కావాలని కోరారు. కానీ, ఇచ్చిన గడువు ముగిసినా వర్మ విచారణకు రాకపోవడంతో ఒంగోలు పోలీసులు ఇవాళ హైదరాబాద్‌లోని ఆర్‌జీవీ డెన్‌కు చేరుకున్నారు. కానీ, ఇప్పుడు ఆయన ఇంట్లో లేకపోవడంతో అక్కడే వేచి చూస్తున్నారు.

# జగన్ ఇచ్చిన అనుమతులు రద్దు చేయండి

అదానీ కంపెనీలకు జగన్ అనుమతులు ఇవ్వడం మీద దర్యాప్తు జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల లేఖ రాశారు. అదానీతో మాజీ సీఎం జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ఆ లేఖలో కోరారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారం అన్నారు.గత ప్రభుత్వం హయాంలో అర్ధరాత్రి అనుమతులు ఇవ్వడం ఎందుకో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమ డీల్ కారణంగా పాతికేళ్లపాటు ప్రజలపై లక్షన్నర కోట్ల రూపాయల భారం పడుతోందన్నారు. అదానీతో జరిగిన ఒప్పందాలను రద్దు చేసి, ఆ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు.

నాడు జరిగిన ఒప్పందాలపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గంగవరం పోర్టును అదానీ కంపెనీకి అప్పగించడంపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాగా అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడంతో గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది.

## సీఎం మార్గదర్శకత్వంలో టూరిజంను ముందుకు తీసుకెళతాం

- మొదటి పేజి తరువాయి

ఆలయాల పవిత్రత కాపాడేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏపీలో టూరిజం అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టూరిజం వల్ల అనేక దేశాలు అభివృద్ధి చెందాయని వెల్లడించారు. ఆలయాలు, పర్యావరణం, క్రీడలతో టూరిజం అభివృద్ధికి అవకాశం ఉందని, ఆ మేరకు ఆయా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.

## సుప్రీంకోర్టులో విజయపాల్‌కు ఎదురుదెబ్బ

:నరసాపురం మాజీ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలన్న ఆయన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. సుదీర్ఘ వాదనల అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ధర్మాసనం విజయ్‌పాల్ పిటిషన్‌ను కొట్టివేసింది. సీబీఐ కస్టడీలో తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారులపై కేసు నమోదు చేయాలంటూ రఘురామరాజు ఇటీవల గుంటూరులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, సీఐడీ డీజీ సునీల్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని నగరపాలెం పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం గత నెలలో హైకోర్టును ఆశ్రయించగా విజయ్‌పాల్‌కు అక్కడ ఎదురుదెబ్బ తగిలింది. బెయిలు ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. తాజాగా, తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా నిరాశే ఎదురైంది.

## పట్నం పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్

- మొదటి పేజి తరువాయి

సోమవారం (నవంబర్ 25) హైకోర్టులో విచారణ జరిగింది.

బొమ్రాస్‌పేట పోలీసులు లగచర్ల దాడి ఘటనలో 3 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చిన పిటిషనర్ తరుపు న్యాయవాది.. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు పెట్టవద్దన్న సుప్రీం తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావించారు. పోలీసుల తరుపున కేసుల వివరాలను అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ అందించారు. లగచర్లలో జరిగిన దాడి ఆధారంగా పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేశారని తెలిపారు. సోమవారం ఇరువైపులా వాదనలు ముగియడంతో.. పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్ పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. కాగా, వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయం స్వీకరించేందుకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై గ్రామస్తులు దాడి చేశారు. రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపిన ఈ ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద్ రెడ్డిని ఏ1గా, బీఆర్ఎస్ కార్యకర్త భోగమోని సురేష్ ను ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ కేసులో అరెస్ట్ అయిన పట్నం నరేందర్ రెడ్డి జ్యుడిషియల్ రిమాండ్ లో భాగంగా ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉన్నారు.

## లగచర్ల ఘటనలో అరెస్టైన అమాయకులను విడిపించాలని రేవంత్ రెడ్డిని కోరుతా

లగచర్ల ఘటనలో అరెస్ట్ చేసిన అమాయకులను విడిపించాలని తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరుతానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. ఈరోజు ఆయన లగచర్లలో కలెక్టర్, అధికారుల మీద దాడి ఘటనలో అరెస్టైన 24 మందితో భేటీ అయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న వారిని కలిసి మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటయ్య మీడియాతో మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డిని కలిసి లగచర్ల కేసుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తామన్నారు. ఈ కేసులో అమాయకులను విడుదల చేయాలని కోరారు. ఇప్పటికీ ఆ గ్రామస్థులు భయం తో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కలెక్టర్ మీద దాడి ఘటనలో అమాయకులను జైల్లో వేశారన్నారు. ఈ ఘటనలో పోలీసులు చాలా కర్కశంగా వ్యవహరించారని మండిపడ్డారు. కలెక్టర్ మీద దాడిని కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకు వెళతామన్నారు.

## డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌కు నివేదిక అందించిన కవిత

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సిద్ధం చేసిన 35 పేజీల నివేదికను కమిషన్ చైర్మన్‌కు ఆమె అందించారు. బీసీ సంఘాలు, యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి ఈ నివేదికను సమర్పించారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కామారెడ్డి డిక్లరేషన్‌ను యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, మేధావులు ఇచ్చిన సూచనలను అమలు చేయలేదని విమర్శించారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు తాత్సారం చేసిందని ఆరోపించారు. డెడికేటెడ్ కమిషన్ స్వతంత్రంగా పని చేయాలని ఆకాంక్షించారు.

అయినా ప్రత్యేక కార్యాలయం, మానవ వనరులు, సామాగ్రి ఇవ్వకుంటే ఆ కమిటీ ఎలా పని చేస్తుందని ప్రశ్నించారు. కులగణనపై నెల రోజుల్లోనే నివేదిక అంటే ఎన్నో అనుమానాలు వస్తున్నాయన్నారు. డెడికేటెడ్ కమిటీకి చట్టబద్ధత కల్పించాలన్నారు. రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికీ స్టిక్కర్ వేయని ఇళ్లు దాదాపు 70 శాతం ఉన్నాయని, కానీ సర్వే మాత్రం 90 శాతం పూర్తయిందని చెప్పడం ఏమిటన్నారు.

కులగణనకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని వెల్లడించారు. ఆ పార్టీ తీరును బీసీలు ఖండించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 28 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి 28 రూపాయలు కూడా తీసుకు రాలేదు

- మొదటి పేజి తరువాయి

మీ బడే బాయ్... చోటే మియాల వ్యవహారం అందరికీ తెలుసునన్నారు.పోరాటం బీఆర్ఎస్ రక్తంలోనే ఉందని, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ అన్నారు. వారిలా తాము ఢిల్లీ నేతలకు గులాం గిరీ చేయమన్నారు. తెలంగాణ కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమది అయితే, పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసి ఓటుకు నోటులో దొరికిన చరిత్ర అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం.. విపక్షాల రచ్చతో వాయిదా

- మొదటి పేజి తరువాయి

ఉభయ సభలు తిరిగి బుధవారం ప్రారంభమవనున్నాయి. సమావేశాలు ప్రారంభమవగానే ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు మొదలుపెట్టారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే మధ్యాహ్నం 12 గంటలకు సభలు వాయిదాపడ్డాయి. తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా నినాదాలు కొనసాగడంతో ఒక రోజంతా వాయిపడ్డాయి. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలను నిర్వహించడం లేదని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.

పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ హౌస్‌లో సభలో విపక్షాల వ్యూహాన్ని నిర్ణయించేందుకు ఇండియా కూటమికి చెందిన పార్టీల ఫ్లోర్ లీడర్లు సమావేశమయ్యారు. 'మణిపూర్ అంశాన్ని ఉభయ సభల్లో లేవనెత్తాలని కోరామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. మణిపూర్‌లో శాంతిభద్రతలతో పాటు దేశంలో నిరుద్యోగ సమస్య, ఉత్తర భారతంలో కాలుష్య పరిస్థితితో పాటు పలు అంశాలపై మాట్లాడతామన్నారు. మరోవైపు జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను అభ్యర్థించాయి. కమిటీ తన పరిధిలోని కీలకమైన విషయాలను క్షుణ్ణంగా పరిశోధించి, చర్చించడానికి మరింత సమయాన్ని ఇవ్వాలని కోరాయి.కాగా ఈ పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ చట్టం (సవరణ) బిల్లుతో సహా పలు కీలక బిల్లులపై చర్చించనున్నారు. పార్లమెంట్ పరిశీలన కోసం ప్రభుత్వం మొత్తం 16 బిల్లులను లిస్టింగ్ చేసింది.

# సత్తా చాటిన నార్సింగి విద్యార్థులు



**నవంబర్ 25 ( సీ కే న్యూస్ చేగుంట :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని నార్సింగి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ తెలిపారు. మెదక్ పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో నార్సింగి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు కనబరిచిన ఉత్తమ ప్రతిభ సంతోషాదాయకమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 వసతి గృహాల విద్యార్థులకు ఆదివారం మెదక్ పట్టణంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, రన్నింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం నిలిచారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ అభినందించారు. ఉత్తమ శిక్షణ అందించిన పిడి లిఅశోక్ కుమార్ కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ముందు ముందు మరిన్ని విజయాలు అందుకోవాలని సూచించారు. అభినందన కార్యక్రమంలో పూర్ణచంద్రరావు, రామకృష్ణ, వెంకటేశం, ప్రసాద్, లలిత, స్వామి, కిషన్, పుష్పలత, మాధవి, సంతోష్ పాల్గొన్నారు

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..

- కేంద్రాల్లోనే రైతులకు వెంటనే ధాన్యం రశీదులు..
- 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ..
- సన్నవడ్లకు బోనస్ చెల్లింపు..
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**సికె న్యూస్ ప్రతినిధి :**ముదిగొండ మండలం మల్లన్నపాలెం గ్రామంలో ముదిగొండ ప్రాథమిక పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ...కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రాల్లో రైతులకు రశీదులు ఇస్తున్నామని తెలిపారు.రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ 5 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని రాయల తెలిపారు. రైతులెవరు అధైర్యపడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందని హామీ ఇచ్చారు. రానున్న యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు..ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు..ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేఇస్తామని చెప్పారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు..ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,సొసైటీ అధ్యక్షులు తూపాకుల యలగొండ స్వామి,వనం బాబు,మాజీ సర్పంచ్ చిలకల రామక్రిష్ణ, మీగడ నాగేశ్వరరావు,పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాపాదాయాత్ర ను విజయవంతం చేయండి


- తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు



**సికె న్యూస్ ప్రతినిధి :**ఖమ్మం నగరంలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఈనెల 27 , 28 తేదీ లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి అని కోరుతూ ఈ మహాపాద యాత్ర చేయడం జరుగుతుంది . ఈ పాదయాత్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వం లో ప్రారంభం కాబోతుంది . కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని మరియు తదితర డిమాండ్ ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు . ఈ మహాపాద యాత్ర విజయంతం చేయుటకై ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనీ తెలంగాణ ఉద్యమకారులు అందరూ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం కి కనువిప్పు కలిగేలా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు . ఈ కార్ర్యమంలో రవిచంద్ర చౌహాన్ , రాచమల్లు ఉమా యాదవ్ , వడ్డే బోయిన వరలక్ష్మి , పెళ్లూరి విజయ కుమార్ , కామని అనంతలక్ష్మి , స్వరూప , పద్మ,ధనలక్ష్మి , ఆకారపు కృష్ణ వేణి, యకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు .

# లగచర్ల ఒక ఉన్మాద రాజ్యం ప్రజల పై చేసిన వ్యూహాత్మక దాడి: జాదవ్ రమేష్ నాయక్

- వెంటనే అమాయక గిరిజన రైతులను బేషరతు గా వదలాలి
- ఇన్ని రోజులు జరిగిన పంట నష్టానికి పరిహారం ప్రభుత్వం అమాయక గిరిజనులకు ఇవ్వాలి
- అత్యుత్సాహం చూపించిన అధికార యంత్రాంగం మీద ఎస్సీ, ఎస్టీ కేసు లు నమోదు చేయాలి
- ఈ చిచ్చు కు బాధ్యులు అయిన పార్టీ నేతలను గుర్తించి కఠిన చర్య తీసుకోవాలి
- పబ్బం గడుపుకుంటున్న లంబాడీ కుల సంఘాల చెంచా ప్రతినిధులు: జాదవ్ రమేష్ నాయక్
- లంబాడీల ఐక్య వేదిక డిమాండ్




**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రం లో లగచర్ల అనే మంటలో గిరిజన రైతులు పడి కేసు ల పాలు అయి సంగారెడ్డి జైలు లలో మగ్గుతుంటే ఆ మంటలో కాంగ్రెస్ కుంపటి దగ్గర కొంత మంది లంబాడీ సంఘాల నాయకులు చలి మంట కాచుకుంటే %దీ=ూ% పార్టీ కుంపటి దగ్గర కొంత మంది లంబాడీ సంఘాల నాయకులు చలి మంట కాచుకుంటూ జాతికి ద్రోహం చేస్తున్నారని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ధ్వజం ఎత్తారు. జాతి మీద చిత్త శుద్ధి ఉంటే పార్టీ లకు ప్రభుత్వానికి సింహ స్వప్నం లాగ మారాల్సిన ప్రతి పక్షం పాత్ర పోషించాల్సిన కొన్ని లంబాడీల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మరియు %దీ=ూ% పార్టీ చెంచా లంబాడీ నేతల కు బానిసత్వం చేస్తూ కాన్షిరాం చెప్పిన చెంచా లకే చెంచాలుగా తయారు అయ్యారు అని దుయ్యబట్టారు.
ఈ సందర్భముగా కన్షిరాం చెప్పిన మాటలను మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది దేశం లో ఉన్న బహుజన కుల సంఘాలు ఒక చేతి తో అడుక్కొని పబ్బము గడుపుకుంటే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న కుల సంఘాలు రెండు చేతులతో ఆడుక్కొని పబ్బము గడుపుకుంటున్నాయి అన్న మాటలను నిజం చేస్తూ లంబాడీ కుల సంఘాల నాయకులు తీరు ఉంది అని ఎద్దేవా చేసారు.
కొడంగల్ లంబాడీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది మార్పు కావాలి అని %దీజీూ ు=ూ జూచీ+=జుూూ% లలో ఏ పార్టీ నీ వదలకుండా అన్ని పార్టీ లు తిరిగిన ఒక వ్యక్తిత్వం లేని నాయకుడిని గెలిపిస్తే ఆయనే మరల మా లంబాడీలకు హరి గోస పెట్టడాన్ని లంబాడీల ఐక్య వేదిక ద్వారా ఖండిస్తున్నాము అని తెలియ చేసారు.
కొడంగల్ లో మీ పరిశ్రమకు కావాల్సిన భూమి నీ అంత పెద్ద ఆసామి ఎవరు అంటే వారి భూమి లాక్కోవాలని, లేకుంటే మీ ఊరిలో ఆ పరిశ్రమ పెట్టుకోవాలి అని సూచించారు, ఈ రాష్ట్రం లో ఎవరు అయిన వ్యవసాయం మీద ఆధార పడి ఉన్నారు అంటే అది కేవలం లంబాడీ జాతి కాబట్టి అటువంటి వాటి వారిని ప్రోత్సహించి వ్యవసాయాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు.
రాష్ట్రం మొత్తం మీద దున్నలేని వారి భూమి నీ లంబాడీ రైతులు దున్నుకుంటారు అని అలా తక్కువ భూములు ఉన్న ఆ రైతులకు భూమి నీ సూచించి ప్రభుత్వమే కౌలు కు తీసుకొని లంబాడీ రైతులకు ఇవ్వాలి అని సూచించారు.

# యోగ కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ వెంకటేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 25,** ఆయుష్ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, ప్రభుత్వ యునని వైద్యశాలల కు ఒక మగ ఒక ఆడ యోగ భోధకులని నియమించారు. అందులో భాగంగా భద్రాచలం యోగ కేంద్రానికి రమాదేవి, లక్ష్మి కుమారి, సునీత, మనోజ్ కుమార్ నియామకమయ్యారు. ఈ యోగ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జ్ డా. బి. వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ వల్ల మానసిక, శారీరక రూగ్మతల నుండి ఉపశమనం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్మింగ్ మేనేజర్ డా. మహేష్ గౌడ్, ఫార్మసిస్ట్ జి. వీరయ్య, రత్నవళి, ఎం ఎన్ ఓ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 25,** దుమ్మగూడెం మండలం, చిన్ననల్లబెల్లి పరిధిలో "తెలంగాణ గిరిజన సహకార సంస్థ" వారి ఆధ్వర్యంలో సంబంధిత వ్యవసాయ మండల అధికారుల తో ముఖ్య అతిథిగా హాజరై నూతన "ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని" ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు.
ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం రెవెన్యూ అధికారి మామిడి అశోక్ కుమార్, జిసిసి అధికారులు, ఆర్.ఐ.ఆర్.ఐ లు, నరసింహారావు, వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్, పోలీస్ సిబ్బంది, స్థానిక రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# కరీంనగర్ పాదయాత్రకు వేలాదిగా తరలిరావాలి- జోగు అంజన్న.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 25.** 28వ తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాద యాత్రలో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు వేలాదిగా తరలివచ్చి ఉద్యమకారుల ఐక్యతను చాటాలని ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని, తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపులో భాగంగా విజయ సంకల్ప మహా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ సంస్కృతి సారథిలో 1000 ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి 25 వేల రూపాయల పెన్షన్ అందించాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యమ వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరిగే మహాపాదయాత్రను విజయవంతం చేయడానికి వేలాదిగా తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కుంగ్ ఫూ లో ప్రతిభ కనబరిచిన సెయింట్ ఆంటోనీ హైస్కూల్ విద్యార్థులు ధర్మసాగర్




**సి కె న్యూస్ నంబర్ 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ :**న్యూ పారడైజ్ ఫంక్షన్ హాల్ కాజీపేట్ 24 తారీకు ఆదివారం తొమ్మిదవ. నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ మార్షల్ ఆర్ట్ కరాటే ఛాంపియన్షిప్. పోటీల్లో. స్థానిక ధర్మసాగర్ సెయింట్ అంతోని హైస్కూల్ విద్యార్థులు. చదువుతోపాటు క్రీడలలో కూడా. తమ అత్యుత్తమ ప్రతిభ కనబరచి. అండర్ 14 స్పారింగ్ విభాగంలో. ఆర్ సందీప్ ఈ కౌశిక్ గోల్డ్ మెడల్. జి ఈశ్వర్ ఈ అభినవ్ సిల్వర్ మెడల్. ఈ సుమిత్ బ్రాంచ్ మెడల్ సాధించారు. సెయింట్ అంతోని హైస్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ దామెర మేరీ. ఆధ్వర్యంలో విద్యార్థులు కుంగ్ ఫూ లో శిక్షణ పొందడం జరిగింది. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను కోచ్ దామెర మేరి నీ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి. ఈ రోజు ఉదయం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రవీణ్ కుమార్, అభినందించడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్సై జాని పాష ,సిస్టర్స్ రాజమణి ,సిస్టర్ ఫాతిమా రాణి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఇగ్నైటెడ్ మైండ్స్ సభ్యుల సామూహిక రజతోత్సవ వివాహ వేడుకలు.




**సి కె న్యూస్ నవంబర్ 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ఆహ్లాద భరిత ప్రశస్తమైన కార్తీక మాసం పురస్కరించుకొని , ఇగ్నైటెడ్ మైండ్స్ సంస్థలోని 25 సంవత్సరాల దాంపత్య జీవనం పూర్తి చేసుకున్న 11 జంటలకు నంది హిల్స్ లోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో, "సామూహిక సత్యనారాయణ వ్రతం"లో పాటు "సామూహిక వివాహ రజితోత్సవ వేడుకలను" సంస్థ అధ్యక్షుడు రావుల శ్రీధర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ధర్మసాగర్ ప్రధానోపాధ్యాయుడు, వెంగళ మురళి మాట్లాడుతూ 25 ఏళ్ల దాంపత్య జీవితం పూర్తి చేసుకున్న ఈ దంపతులు జరుపుకునే ఈ వేడుక వారి వివాహ బంధం, ప్రేమ అంకితభావం , సహనానికి ప్రతీక .ఈ 25 ఏళ్లలో దంపతులుగా ఎదుర్కొన్న సవాళ్లు , విజయాలు భావోద్వేగాలు , చక్కటి భవిష్య జీవనానికి దారులు వేస్తాయని అన్నారు . ఈ కార్యక్రమంలో ధర్మ ప్రకాష్ ,మోహన్ కిరణ్, విజయభాస్కర్ రెడ్డి ,జగదీశ్వర్ ,సురేష్ ,మధు , అశోక్, నర్సింగ్ రావు ,మహేశ్వర్ పాల్గొనగా ,ఇగ్నైటెడ్ మైండ్స్ సభ్యుల తల్లిదండ్రులు, పిల్లలు సహపంక్తి భోజనాలతో, ఆధ్యాత్మిక భావాలతో ఆహ్లాదంగా గడిపారు.

# భద్రాద్రిని ధనిక జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..

- జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు.
- కొత్తగూడెంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి తుమ్మల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 25,** రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలపడమే కాకుండా ధనిక జిల్లాగా తీర్చిదిద్దడమే మా అందరి లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలో పర్యటన లో భాగంగా మొదట నందతండా నుంచి వికలాంగుల కాలనీ వరకు నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకటరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.1.50 కోట్లతో కొత్తగూడెంలో నిర్మాణం చేసిన గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అక్కడ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రంథాలయాల్లో ప్రధానంగా సమకాలిక అంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు గత చరిత్ర తెలిపేలా పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచడం వల్ల విద్యార్థులు, అభ్యర్థులకు ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 600 గ్రంథాలయాలను పునరుద్ధరించాలని వాటిలో అవసరమైన పుస్తకాలతో పాటు ఫర్నీచర్, మౌలిక వసతులను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వనరులకు నిలయంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూనే, వైద్యం, రహదారుల ఏర్పాటు వంటి పనులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ జిల్లా అయినందున ప్రత్యేక దృష్టితో గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేశానని తెలిపారు. గతంలో భద్రాద్రికి అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్‌పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశామని, మరో జాతీయ రహదారిని కొత్తగూడెం నుంచి ఇల్లందు మీదుగా హైదరాబాద్ కు త్వరలోనే అందుబాటులోకి తెనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాండు రంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకొస్తున్నామని అది కార్యరూపం దాల్చుతే దక్షిణ అయోధ్య భద్రాచలం నుంచి ఉత్తర భారతదేశానికి అనుసంధానం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు, ఆదిలాబాద్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్ట్‌ల ఆలోచన చేస్తుందని దీనికి సంబంధించి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపడితే సింగరేణి, బీటీపీఎస్, నవభారత్, ఐటీసీ,హెవీవాటర్ ప్లాంట్ వంటి పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. దీని విషయంలో స్థల పరిశీలన సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలవరం పూర్తయితే నావిగేషన్ విభాగంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, గోదావరిని నౌకాయానికి ఉపయోగించు కున్నట్లయితే అతి తక్కువ ధరలకే ట్రాన్స్పోర్ట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు విషయంలో కొంత గ్యాప్ ఏర్పడిందని, రోడ్లు భవనాలశాఖ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు. కొత్తగూడెం రింగురోడ్డు కోసం రూ.400 కోట్ల మంజూరు చేపించామని దానికి కూడా డిపిఆర్ పూర్తి చేసి టెండర్లకు వెళ్లాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. రైతులు ఇతర పంటలు వేయడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటి నుంచి బయట పడాలంటే తప్పకుండా ఆయిల్ ఫామ్ పంటను ఎంచుకోవాలని సూచించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే జిల్లాలో ఎక్కువ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని ఈ పంటను సాగు చేస్తున్న రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. కొత్తగూడెంలో ఆయిల్ ఫామ్ రైతుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఆయిల్ ఫామ్ ఇనిస్ట్యూషన్ కొత్తగూడెం గరిమెళ్లపాడులో ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్వంచకు సైతం మరొక బైపాస్ రోడ్డును మంజూరు చేశామని, దానికి కూడా త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. కొత్తగూడెం ను తప్పకుండా కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయంలో దీనిపై మాట్లాడామని దానిపై సుముఖంగా వ్యక్తం చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగం లో నిలపాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 25,** విద్యార్థులకు నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. అన్నారు. సోమవారం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ,ట్రైబల్ మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు లో ఉన్న పాఠశాల లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణమ్మ తో కలిసి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు మరియు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హాస్టల్స్ ను జిల్లా మరియు మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ను నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. అధికారులందరూ తమ పరిధిలోని హాస్టల్స్ ను వ్యక్తిగతంగా వెళ్లి పరిశీలించి, హాస్టల్స్ లో నెలకొన్న పరిస్థితులు ఉన్న సమస్యల పై ఫోటో లతో కూడిన నివేదిక అందించాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యతను ఎప్పటి కి అప్పుడు పరీక్షించి రిజిస్టర్ల లో సంతకం చేయాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. హాస్టల్స్ లోని స్టోర్ రూమ్ లలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ లోని వంట గదులలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ సరఫరా బియ్యం శుభ్రం చేసిన తర్వాత స్టోర్ రూమ్ లో భద్ర పరచాలన్నారు. ముందుగా వచ్చిన బియ్యాన్ని వంటకు ఉపయోగించాలని ఆయన అన్నారు. పాఠశాలలో ఉత్సాహవంతులైన విద్యార్థిని విద్యార్థులలో ఒకరిని లీడర్ గా నియమించి పరిశుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు తామే తమ ప్లేట్లను శుభ్రం పరచుకోకుండా, హాస్టల్స్ లో వర్కర్లు శుభ్రం చేసి ప్లేట్లను భద్ర పరిచేందుకు ర్యకుల ను ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్స్ మరియు పాఠశాలల్లో పరిశుభ్రమైన మరియు నాణ్యమైన ఆహారం అందించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు మరియు హాస్టల్ వార్డునులదే అని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ముందుగా అన్ని హాస్టల్స్ ను అధికారులు సందర్శించి సోలార్ వాటర్ హీటర్లు ఎన్ని ఉన్నాయి ఎన్ని పనిచేస్తున్నాయి లేదా కొత్తగా ఎన్ని కావాలి అనే పూర్తి వివరాలను నివేదికలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా గర్ల్స్ హాస్టల్ లో మరుగుదొడ్ల సదుపాయాల గురించి నివేదికల అందించాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన మరియు ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలని, దానికి గాను కావలసిన పరికరాలు లేదా వస్తువులు, నెలకొన్న సమస్యలు నివేదికలు అందజేయడం ద్వారా వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించు కొని చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ లలో ఎనర్జీ ఎస్, ఎం సి సి మరియు డిసిసి పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమక్షంలో నిర్వహించాలన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 11 గంటలకు అధికారులందరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ క్రింద కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని, దానికి అనుగుణంగా కంప్యూటర్ ఆపరేటర్ల ను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అందరి గృహ సర్వే పూర్తి అయినది లేనిది సరిచూసు కోవాలని తాసిల్దారుల ను ఆదేశించారు. ఏ ఒక్క గృహం వదలకుండా 100% సర్వే పూర్తి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి.


- భద్రాద్రి జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 25,**తెలంగాణ టూరిజం లో జరిగిన మాల మహానాడు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బూర్గంపాడు, అశ్వాపురం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, సమావేశాన్ని నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీకున హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు. అదే విధంగా ప్రతి మండలంలోనూ అధిక సంఖ్యలో తరలించాలని మండల అధ్యక్షులు సూచించారు. బాల విద్యార్థులు ఉద్యోగస్తులు మహిళలు అంబేద్కర్ అభిమానులు అందరు కలిసి కట్టుగా పాల్గొని జయప్రదం చేయాలని దాసరి అన్నారు. ఈ కార్యక్రమంలో రమణయ్య వెంకటరమణ దేవరాజ్ రాజ్ రాజ్ కుమార్ పోల్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు అందజేసిన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గానికి సంబంధించి చెక్కులు మంజూరు కాగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై..అందజేశారు. మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని మండలాల నుంచి 25 మందికి మొత్తం రూ. 5 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ.. సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, అంతా ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు.

ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవరపల్లి అనంతరెడ్డి, బోనకల్ మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు సీతారాములు, మేఘటి శ్రీనివాస యాదవ్, జూలకంటి సంజీవరెడ్డి, మందడపు శ్రీనివాసరావు, రావులపాటి శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, మైనారిటీ నాయకులు మాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి.

- రద్దు చేసిన రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి.
- ఎన్నికల సమయంలో ఎంఎల్ఏ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి.
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 25,** పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని, పట్టణంలో రద్దు చేసిన రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి ఆనందరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ నాయకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎం ఎల్ ఏగా గెలిపిస్తే పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం గెలిచాక అమలు చేయకపోవడం పరిపాటిగా మారిందని,ఇప్పుడు ఉన్న శాసన సభ్యులు గతంలో 2009 లో కూడా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అదేవిదంగా పాల్వంచ పట్టణ పరిధిలో గల 727,817,444,999 సర్వే నెంబర్లలో గత ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని, రిజిస్ట్రేషన్ లు నిలిచిపోవడంతో అమ్మకాలు, కోనుగులు జరగక లోన్ లు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అదేవిదంగా గెలిచాక జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తానని ప్రకటించిన హామీని, ఎన్నికలకు ముందు ఎంఎల్ఏ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.

ఈకార్యక్రమంలో సాయి, కటికాల రంజిత్, వంగా రవిశంకర్, ఈసం మురళి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం నియోజకవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన



**సికె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి పీఏ రాఘవరావు తండ్రి రంగారావు దశదిన కర్మ గోపాలపురంలో జరగ్గా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని కొత్తగూడెంలో జరిగిన ఓ వివాహ వేడుకకు, గొల్లగూడెం రోడ్డులో జరిగిన అన్నప్రాసన కార్యక్రమానికి, బృందావనం గార్డెన్ లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. వారిని ఆశీర్వదించారు.

# ఖమ్మం చెరుకూరి తోటలో విజయవంతంగా ముగిసిన సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు

నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం చెరుకూరి తోటలో వనభోజనాలు విజయవంతంగా ముగిసినాయి. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఖమ్మం సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకం అనిపించింది

కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు

తెలుగువారి ఆచార సంప్రదాయాలకు ప్రతీక వనభోజనాలు. ప్రతి సోదరీమణి ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆటపాటలతో అలరించడం జరిగింది. సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు మన సంస్కృతిని సాంప్రదాయాలను కట్టుబాట్లను తెలియజేశారు

వనభోజనాలు అంటే వనములో అందరము కలిసి చిన్న పెద్ద తేడా లేకుండా కుల మత తేడాలు లేకుండా అందరం కలిసికట్టుగా సంతోషదాయకంగా కలిసి భోజనం చేయడము

ఖమ్మం సఖిజాతీయ మహిళా మండలి సోదరీమణులు పెద్ద మొత్తంలో పాల్గొని సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలను విజయవంతం చేసినందుకు పేరుపేరునా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## ఎం.ఆర్.పి.ఎస్ భద్రాచలం మండలం మహిళా కమిటీ ఎన్నిక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 25,**
ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ని ఏర్పాటు. ఈ కమిటీలో అధ్యక్షులుగా గుండె సుహాసిని మాదిగ,
అధికార ప్రతినిధి వల్లిపాక సునీత మాదిగ, ఉపాధ్యక్షులుగా చింతా భవాని మాదిగ, ప్రచార కార్యదర్శిగా వల్లేపాక జ్యోతి మాదిగ, కోశాధికారిగా మంద నవీన మాదిగ ప్రచార కార్యదర్శి మంద కుమారి మాదిగ, గౌరవ సలహాదారులుగా వేల్పుల సూర్య వాణి జిల్లా అధ్యక్షురాలు ఎం.ఎస్.పి పార్టీ తెల్లం సమ్మక్క జిల్లా అధికార ప్రతినిధి, మొత్తం 10 మందితో ఒక కొత్త కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కమిటీ నిర్మాణం లో ఈ సంపల్లి కృష్ణ మాదిగ, సభ అధ్యక్షులుగా ఉండి కమిటీ ని ప్రకటించారు.
ఈ కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు బోయ జగన్నాథం మాదిగ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ. ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దెపంగి రామయ్య మాదిగ .
ఎం ఆర్ పి ఎస్ జిల్లా కమిటీ కానివీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ సీనియర్ నాయకులు రావుల పల్లి ఈశ్వరయ్య మాదిగ, వొంగూరి రామ్మూర్తి మాదిగ, చింతల మోహనరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుంది.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 25,**
గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసి ఇటీవల రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్న అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.
భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్ లకు ఇటీవల రాష్ట్ర డీజిపి డా.జితేందర్ ఐపిఎస్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు. రివార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ రోజు తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. 2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ భద్రాచలం పోలీస్ స్టేషన్లో పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడే విధంగా కృషి చేసిన ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుదీర్ లను సోమవారం జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధతతో పోలీస్ శాఖలో పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరు చేసిన జిల్లా ఇంచార్జీ సురేఖ అక్కకు కృతజ్ఞతలు




**నవంబర్ 25 ( సీ కే న్యూస్) చేగుంట :**అక్బర్ పేట భూంపల్లి మండలానికి 70 లక్షల నిధులు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరు చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ కి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అవుతున్న విజయోత్సవ సంబరాలలో భాగంగా నిధులు మంజూరు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు
దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి సంవత్సరం పూర్తి అవుతున్నందున విజయోత్సవ సంబరాలలో భాగంగా అక్బర్ పేట భూంపల్లి మండలానికి 70 లక్షల రూపాయలు ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు సిసి రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ మరియు అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు ఇచ్చినందుకు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ కి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. భూంపల్లి గ్రామానికి 20 లక్షల రూపాయలు, తాళ్లపల్లి గ్రామానికి 20 లక్షల రూపాయలు, ఖాజీపూర్ గ్రామానికి 10 లక్షల రూపాయలు, బేగంపేట గ్రామానికి 5 లక్షల రూపాయలు, వీరారెడ్డిపల్లి గ్రామానికి 5 లక్షల రూపాయలు సీసీ రోడ్లు మరియు డ్రైనేజీకి మంజూరు ఇచ్చినారు అని తెలిపారు. అలాగే తాళ్లపల్లి గ్రామానికి అంగన్వాడి బిల్డింగ్ కు 8 లక్షల రూపాయలు, చిట్టాపూర్ స్కూల్ శానిటేషన్ గురించి 2 లక్షల రూపాయలు మొత్తం 70 లక్షల రూపాయలు మంజూరు ఇచ్చినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లనగారి సురేందర్ రెడ్డి, ఉద్దమారి సతీష్ పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతతో ఆసుపత్రికి అంబులెన్స్ అందించడం ప్రశంసనీయం .....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్- 25:**
సామాజిక బాధ్యతతో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు అంబులెన్స్ అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
సోమవారం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.
జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ వారు చాలా మంచి కార్యక్రమం చేపట్టారని కలెక్టర్ అభినందించారు. బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న వివిధ రకాల భయాలను తొలగించే దిశగా ప్రజల సంక్షేమం కోసం తాము ఉన్నామని చెబుతూ పబ్లిక్ బ్యాంకులు సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.
బ్యాంకర్ల సహకారంతోనే ప్రభుత్వం రూపొందించే వివిధ పాలసీలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అద్భుతంగా పని చేస్తుందని, వివిధ రకాల వైద్య సేవలు రోగులకు మరింత మెరుగ్గా అందించేందుకు నర్సులు, వైద్యులు బాగా శ్రమ పడుతున్నారని కలెక్టర్ తెలిపారు.
ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అధికంగా రోగులు వచ్చినప్పటికీ వెనకకు పంపకుండా మంచి సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా లోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో (%జూ=%) భాగంగా ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను విరాళంగా అందించడం ద్వారా సామాజిక భాద్యతను నిరూపించారని కలెక్టర్ అన్నారు.
ప్రజల అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్సు కోరగా, యూనియన్ బ్యాంక్ వారు త్వరితగతిన స్పందించి అంబులెన్సును అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ వారు చెప్పట్టిన వివిధ సమాజ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రజాసేవలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ప్రత్యేకంగా అభినందించారు.
యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను అందించడంలో అంబులెన్సు కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు.
అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంబులెన్సుని స్వయంగా నడిపి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రభుత్వ హాస్పిటల్ సూపెరింటెండెంట్ కిరణ్ కుమార్, బ్యాంక్ ఏజీఎమ్ సర్వేశ్, ఏజీఎమ్ సుధాకర్ రావు, డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ బెంచీల వితరణ





- తోటమళ్ళ బాలమ్మ జ్ఞాపకార్ధం అందజేత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 25,**
మదర్ థెరిస్సా విద్యాసంస్థల అధినేత తోటమళ్ల బిక్షం సతీమణి తోటమళ్ల బాలమ్మ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలను వితరణ చేసారు .సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏవో గన్యా నాయక్ ,భద్రాచలం కార్యాలయంలో తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్ లకు చేతన మీసేవ నిర్వాహకులు రంజిత్ నాయక్ ఈ బల్లలను అందజేశారు ,అదేవిధంగా స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ , ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ,రామాలయం ,ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని పల్లెపకృతి వనం లలో ఏర్పాటు చేసినట్లు రంజిత్ తెలిపారు . ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తుదారులు ,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు ,పార్క్ కు వచ్చే వాకర్స్ ,ఏరియా హాస్పిటల్ కు వచ్చే రోగులు ,వారి బంధువులు కూర్చునేందుకు సౌకర్యార్థం మదర్ థెరిస్సా విద్యాసంస్థల చైర్మన్ తోటమళ్ల బిక్షం సతీమణి తోటమళ్ల బాలమ్మ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలను వితరణ చేసినట్లు తెలిపారు


# సింగరేణి అధికారుల సంఘం తో యాజమాన్యం నిర్మాణాత్మక సమావేశం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 25,**సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియాలోని ఇల్లందు క్లబ్ నందు సోమవారం సింగరేణి సంస్థ అధికారులతో సింగరేణి యాజమాన్యం సింగరేణి అధికారుల సమస్యలపై, ఇతర సమస్యల పరిష్కారం కొరకు నిర్మాణాత్మక సమావేశాన్ని నిర్వహించారు. ఈ నిర్మాణాత్మక సమావేశానికి ముఖ్య అతిథులుగా సంస్థ డైరక్టర్ (ఈ అండ్ ఎం) అండ్ ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (పి అండ్ పి ) అండ్ పా జి. వేంకటేశ్వర రెడ్డి హాజరై అధికారులు సింగరేణి సంస్థకు నిర్దేశించిన ఉత్పత్తి మరియు ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించటం లో విశేష కృషి చేశారని తెలిపారు. అనంతరం అధికారుల సంఘం నాయకులు అధికారులకు 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెల్లించవలసిన పి ఆర్ పి మొత్తాన్ని వెంటనే చెల్లించాలని, అధికారులకు సంబంధించిన పదోన్నతుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు .ఇతర సమస్యల పై చర్చించారు.
ఈ కార్యక్రమం లో జిఎం (పర్సనల్) ఈ ఈ అండ్ సి ఎస్ ఆర్ బెనెడిక్ట్ నికోలస్, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, జిఎం (సి పి పి) ఏ . మనోహర్, జిఎం (ఎఫ్ అండ్ ఏ) ఎం. సుబ్బారావు, సి ఎం ఓ పి. సుజాత, అధికారుల సంఘం ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పి.నరసింహులు, ఇతర నాయకులు పి .రాజీవ్ కుమార్, డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, రాజా గోపాల్ , ఈ. నరేష్ ఇతర జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- ప్రవీణ్ ఐఆర్ఎస్
-పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ వితరణ చేసిన ఎన్నారై విశ్వభరత్ రెడ్డి



**సి కె న్యూస్ పినపాక నియోజక వర్గం నవంబర్ 25,** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు చక్కని విద్య అభ్యసించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఈ బయ్యారం గ్రామానికి చెందిన ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రవీణ్ అన్నారు. ఆయన ఈ బయ్యారం పాఠశాలను సోమవారం సందర్శించారు. బయ్యారం గ్రామస్తులు కంది వెంకట సుబ్బారెడ్డి,వారి కుమారుడు కంది విశ్వభరత్ రెడ్డి ( అమెరికా )లు సొంత ఊరిపై మమకారంతో ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా స్థలంను చదును చేయుటకు సహకారం అందిస్తున్నట్లుగా తెలిపారు. కంది సుబ్బారెడ్డి, ఐఆర్ఎస్ ప్రవీణ్ చేతుల మీదుగా పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ ను వితరణగా అందజేశారు. అనంతరం ఎన్నారై కంది విశ్వభరత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు . ఈ కార్యక్రమం లో కంది వెంకట సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొమరం నాగయ్య, పీడీ వీరన్న, జీవశాస్త్ర ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వము,రాష్ట్ర ప్రభుత్వం కు సంబంధించిన కార్యక్రమాల పరిశీలన




**సి కె న్యూస్ నవంబర్ 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**సోమవారంన ధర్మసాగర్ మండలములోని మండల పరిషత్ కార్యాలయమునకు కేంద్ర సచివాలయ కార్యాలయం కు సంబంధించిన (8) మంది ధర్మసాగర్ కు విచేసినారు . ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయము నందు అడిషనల్ డి ఆర్ డి ఎం, ఎం శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సందర్శించడమైనది . మండలములోని ఐకెపి, రెవెన్యూ హెల్త్ అంగన్వాడి, విద్య కు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమములో తహసీల్దార్ సదానందం, ఏ.పి.ఏం. అనిత , పి హెచ్ సి మండల వైద్య అధికారి గోపి నాథ్ , ఎంపీడీవో అనిల్ కుమార్, ఎం పి ఓ అఫ్జల్ , ఐసిడిఎస్ సూపర్ వైసర్ పాల్గొనడం జరిగింది.
కావున సమాచార నిమిత్తం ప్రచురణ నిమిత్తం తెలియపరచనైనది.

# ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- 4వ డివిజన్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి01 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -25:** ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ లో 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి 43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి01 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ప్రతిసారి అన్ని ప్రాంతాల ప్రజల అవసరాల మేరకు పనులు చేస్తున్నామని, ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మనం అనుకున్న అభివృద్ధి పనులు మొత్తం ఒకే రోజు చేయలేమని, ఒక పని తర్వాత మరోకటి అభివృద్ధి నిధులు సర్దుబాటు చేసుకుంటూ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకుని వచ్చి పరిష్కరిస్తానని అన్నారు. మొక్కల పెంపకం వాటి సంరక్షణ, కలెక్టరేట్ వరకు మొక్కలు పెంచి గ్రీనరీగా ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు.

మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నాలుగో డివిజన్ లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెట్టడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, చాలా మంది గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి ఈ హెల్త్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల సమయంలో మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారని, ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతతో సకాలంలో చేపట్టేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అలియాస్ అయ్యప్ప రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, మునిసిపల్ ఇఇ లు కృష్ణాలాల్, రంజిత్, డిఇ ధరణి కుమార్, ఏఇ యాకూబ్ వలీ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ముప్పారం కస్తూర్బా పాఠశాలలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు



**సి కె న్యూస్ నవంబర్ 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** మండలం ధర్మసాగర్ పిఎస్ పరిధిలోని ముప్పారం గ్రామంలో గల కస్తూరిబా పాఠశాల నందు విద్యార్థులతో ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సైబర్ క్రైమ్స్ అవగాహన, మహిళా భద్రత, 100 డైల్ ప్రాధాన్యత గురించి విపులంగా తెలియపరచి నారు . బాల బాలికలు ,యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు గురికా కూడదని, మీరందరూ బాగా చదువుకొని ప్రయోజకులు కావాలి తల్లిదండ్రులు మిమ్మల్ని పాఠశాలకు పంపించినారో ఆ కలలు మీరు నెరవేర్చి వారి ముఖంలో చిరునవ్వును చూడాలి మీ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో లో పోలీస్ సిబ్బంది సలీం, నరేష్, శ్రీనివాస్, కుమారస్వామిలు పాల్గొన్నారు.

## అసభ్యకర పోస్టులను పెట్టిన వ్యక్తిపై చట్టపర చర్య తీసుకోవాలి.కర్రేవెంకటయ్య.



**యాదగిరిగుట్ట. సికే న్యూస్**యాదగిరిగుట్ట, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డి సి సి పి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులను పెట్టిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్రే వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ని కలిసి వినతి పత్రం అందజేశారు. స్థానికంగా సోషల్ మీడియా గ్రూప్ లో మహిళా నాయకురాలైన గొంగిడి సునీత ఫోటోను చిత్రీకరిస్తూ మనోభావాలు దెబ్బ తినే విధంగా స్థానిక వ్యక్తి పోస్ట్ చేశారన్నారు. ఈ పోస్టు ఈ పోస్టుతో మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. వెంటనే పోస్టులు పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఎస్సైని కోరారు. ఈ కార్యక్రమంలో పాపట్ల నరహరి, ఆరే శ్రీధర్, పేర బోయిన సత్యనారాయణ, ముక్కెర్ల సతీష్, ఆవుల సాయి, వాసు, యాకూబ్, వీరేష్, చంద్రం, క్రాంతి, తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి సమస్యలు మండలాల్లోనే పరిష్కారం అవ్వాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అధికారులు శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలి... కలెక్టర్
- ప్రజావాణి కి హాజరయ్యే సందర్భంగా సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలి.. కలెక్టర్
- తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్- 25:**మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు, మండలాల్లోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, తల్లాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లాడ మండలానికి సంబంధించి కలెక్టరేట్ కు గత ప్రజావాణి లో 19 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 10 దరఖాస్తులు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేవని తెలిపారు. దరఖాస్తుల గురించి కలెక్టర్, ఇంచార్జ తహసీల్దార్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మండలంలో సర్వే ప్రక్రియ పురోగతి పై ఆరా తీశారు. సర్వే తుది దశలో ఉన్నట్లు, డాటా నమోదు ప్రక్రియ జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. డాటా నమోదు నాణ్యత తో చేయాలని, సంబంధిత ఎన్యుమరేటర్లను డాటా నమోదులో భాగస్వామ్యం చేయసలని ఆయన అన్నారు. నెలాఖరుకు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మండలంలో విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరా, ఇతర సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫరా శుద్ధీకరణ, నీటి ట్యా%శీ%కులకు మెష్ షెడ్యూల్ ప్రకారం తనిఖీలు చేయాలన్నారు.

పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన చేయాలని, పరిశుభ్రత, సౌకర్యాల పరిశీలన చేయాలని కలెక్టర్ అన్నారు. అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేయాలని అన్నారు. స్టోర్స్ లో సరుకుల భద్రత, నాణ్యత పై తనిఖీలు చేయాలన్నారు. చలికాలం వంట చేసేప్పుడు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని, తాజా కూరగాయలు, తాజా భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. టాయిలెట్స్ ఎన్ని ఉన్నాయి, సరిపోను ఉన్నది, వాటి పరిస్థితి తనిఖీ చేయాలన్నారు. సమాచారం లేకుండా గైర్హాజరు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. మిడ్ డే మీల్స్, హాస్టళ్ల కు సరఫరా బియ్యం నాణ్యత తనిఖీ చేయాలని, నాణ్యతా లోపాలు ఉంటే తిరస్కరించేలా సంబంధిత అధికారులకు అవగాహన చేయాలన్నారు. కోడిగ్రుడ్ల సైజు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతాపరంగా లేని గ్రుడ్లను తిరస్కరించాలని ఆయన తెలిపారు.

మండలంలో పశు సంపద, వ్యాక్సినేషన్, చికిత్స ల విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాల దిగుబడి పెరిగేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో గ్రౌండ్ చేసిన యూనిట్లు, వాటి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫీ, రైతు భీమా, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మండల స్థాయి అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటుచేసుకోవాలని ఆయన అన్నారు. ఒక శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలని, బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ఇంచార్జ్ తహసీల్దార్ వనజ, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా ప్రదర్శించిన కళా బృందానికి ప్రత్యేక అభినందనలు.....

**అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -25:** ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో చేపట్టిన కార్యక్రమాలను అద్భుతంగా వివరిస్తూ నృత్య రూపకం ప్రదర్శించిన కళా బృందానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.

సోమవారం సాయంత్రం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధిర లోని వర్తక సంఘ భవనంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మరో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మంలో అలేఖ్య సారథ్యంలో బృందం జయ జయహే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అద్భుతంగా కళా ప్రదర్శన చేశారని అదనపు కలెక్టర్ అభినందించారు.

అంతకుముందు తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలాచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో మధిమునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గ్రంధాలయం చైర్మన్ రియాజ్ ను సన్మానించిన కొత్వాల శ్రీనివాసరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 25,** రాష్ట్ర గ్రంధాలయం చైర్మన్ డాక్టర్ రియాజ్ ను డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం పట్టణంలో నూతనంగా నిర్మించిన కేంద్ర గ్రంధాలయం భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా కొత్వాల ఆయనను కలిసి శాలువా, బొకేల తో సన్మానించారు. నూతనంగా గ్రంధాలయం చైర్మన్ అయిన సందర్భంగా ఆయనను కొత్వాల అభినందించారు.

ఈ కార్యక్రమంలో సీ పి ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, డిష్ నాగేశ్వరరావు, ఎస్.కె బాషా, ప్రొఫెసర్ దీక్షితులులి, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట రామలింగేశ్వరుడికి రుద్రాభిషేకం.





**యాదగిరిగుట్ట, సికే న్యూస్ నవంబర్ 25** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య సన్నిధిలో జరిగిన నిత్య పూజలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

కొండపైన అనుబంధాలయమైన పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి శివాలయంలో స్వామివారికి నిత్య ఆరాధన పూజల అనంతరం రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన సోమవారం ప్రత్యేకంగా అభిషేకం అర్చన రుద్ర హోమం వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం శివపార్వతులకు జోడు సేవను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ రాములు, నరసింహమూర్తి,శ్రీనివాస్ శర్మ, ఆలయ ఇంచార్జ్ కేఎల్ చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి

ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్ లు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్- 25:** ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.

ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కూచిపూడి సన తన ఇల్లు వరదల్లో కొట్టుకొని పోయిందని, తన పేరు సెకండ్ లిస్టులో సీరియల్ నెంబర్ 81 లో ఉన్నదని, తనకు ఇంతవరకు ఎటువంటి సహాయం రాలేదని, తనకు సాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయి గూడెంకు చెందిన కట్ల రమాదేవి తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ కాన్పు జరిగిందని, బాబుకు బర్త్ సర్టిఫికెట్ జారీ చేయడం లేదని, దీని గురించి చాలా రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నామని బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారి, ఖమ్మంకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వేంసూరు మండలం కొత్త చౌడవరం గ్రామానికి చెందిన జి.శ్రీను తనకు దివ్యాంగుల కోటాలో చిన్న ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.కొణిజర్ల మండల కేంద్రానికి చెందిన కొర్లపాటి ధనమ్మ తనకు ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేర చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం...

- కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ .
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 107 ఫిర్యాదులు .
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.



**ఎమ్మిగనూరు సి కే న్యూస్** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 107 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

1) ఎమ్మిగనూరు నుండి మంత్రాలయం కు వెళ్ళే రోడ్డు లో మూడున్నర ఎకరాల పొలం కు రూ. 20 లక్షలు కట్టాము. డబ్బులు తీసుకున్న ఆంజనేయులు మరియు కొందరు వ్యక్తులు కలిసి మోసం చేశారు. పొలం పాసు పుస్తకాలు ఇవ్వకుండా, పొలం రిజిస్ట్రేషన్ చేయకుండా, వేరే వారికి అమ్మి వేసి మోసం చేశారు. నా ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని న్యాయం చేయాలని కర్నూలు , చిత్తారి వీధికి చెందిన విజయకూమార్ ఫిర్యాదు చేశారు.

2) నా భర్త ఇమ్మానుయ్యేల్ బొంబాయిలో పని చేస్తున్నాడు. ఆస్తి కోసం ఆశ పడి నన్ను పెళ్ళి చేసుకున్నాడు. 2 నెలలు మాత్రమే నాతో కాపురం చేశాడు. నా భర్త పేరు మీద ఆస్తి వచ్చింది. తర్వాత నన్ను బొంబాయి నుండి పంపించి మోసం చేశాడని న్యాయం చేయాలని ఆదోని, మండి మెట్ట కు చెందిన రూప ఫిర్యాదు చేశారు.

3) నాకు ముగ్గురు కూమారులున్నారు. నన్ను సరిగ్గా పట్టించుకోవడం లేదు. బాగా చూసుకుంటామని నా దగ్గర ఉన్న డబ్బులు తీసుకున్నారు. దర్గా కు వెళదామని తీసుకెళ్ళి గుట్టపాడు గ్రామంలో బంధువుల ఇంటి దగ్గర వదిలి పెట్టి వెళ్ళి పోయారని నాకు న్యాయం చేయాలని ఓర్వకల్లు గ్రామంకు చెందిన బాహార్ బీ ఫిర్యాదు చేశారు.

4) నాకు ముగ్గురు కూమార్తెలు ఉన్నారు. నా ముగ్గురు కుమార్తెలతో పాటు నన్ను కలిపి ఇంటి ఆస్తి లో 4 వాటాలు చేశారు. నా కుమార్తెలు గోపిలక్ష్మీ, భూ లక్ష్మీ, మేన మామ రాముడు కలిసి నాకు ఇంటిలో ఆస్తి వాటా లేదని మోసం చేస్తున్నారని బయటకి వెళ్ళపోవాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన చిన్నమ్మ ఫిర్యాదు చేశారు.

5) నాకు ఇద్దరు కూమారులున్నారు. 8 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నాను. పండించిన పంటను, ఇంట్లో డబ్బులు తీసుకొని వెళుతున్నారు. మద్యం సేవిస్తూ, అల్లరి పనులు చేస్తూ మమ్మల్ని ఇంటిలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని ఎమ్మిగనూరు, రాళ్ళదొడ్డి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు.

6) కర్నూలు, నన్నూరు పంచాయితిలో ఉన్న స్నేహా గ్రీన్ సిటి లో నేను 2 ప్లాట్లను రూ. 14 లక్షలకు కొనుగోలు చేశాను. 3 నెలల క్రింద నా ప్లాట్ల నెంబర్ లు తీసి వేసి స్నేహా గ్రీన్ సిటి కి చెందిన సిద్దయ్య దున్ని నాడని వేరే వారికి అమ్మి మోసం చేయాలని చూస్తున్నాడని అనంతపురం జిల్లా, గుంతకల్ కు చెందిన శ్రీనివాస రెడ్డి ఫిర్యాదు చేశారు.

7) కర్నూలుకు చెందిన నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మధ్యవర్తిగా ఉంటూ ఒక పొలాన్ని రూ.58 లక్షల 55 వేల కు ఇప్పిస్తానని చెప్పి, డబల్ రిజిస్ట్రేషన్ చేయించి మోసం చేశాడని, మా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు, పొలం ఇప్పించకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, వాసు నగర్ కి చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ ఇబ్రహీం పాల్గొన్నారు.

## లోటస్ టెంపుల్ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



**సికే న్యూస్ యాదగిరిగుట్ట నవంబర్ 26:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్ 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయంలోని శివాలయం, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని,దేవతామూర్తులను దర్శించుకొని, అమ్మవారి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చీమల చెరువు అలుగు నిర్మాణం కొరకు సర్వే



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గ నవంబర్ 25,**మండలపరిధిలోని తోగ్గూడెం గ్రామంలో చీమల చెరువు అలుగు నిర్మాణం కొరకు ఎన్నో సార్లు గ్రామస్తులు ప్రయత్నించారు. కాని ఫలితం శూన్యం. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సోమవారం ఇరిగేషన్ ఏఈలు భాస్కర్ రావు, రాజ్ కుమార్ లు చెరువును సందర్శించారు. ప్రతిపాదనలు పంపడం కోసం చీమల చెరువును సర్వే చేశారు. ఈ సర్వేలో ఏఈలతో పాటుగా వర్క్ ఇన్స్పెక్టర్ సింగరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టిమల్ల సతీష్,పాయంవెంకటేశ్వర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో ఉత్తమ ప్రతిభ




**చౌటుప్పల్. సి కే న్యూస్** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లో గల అంబిటస్ ద స్కూల్ కు చెందిన విద్యార్థులు,ఏ ఎస్ ఆర్ ఇంటర్ స్కూల్ హైదరాబాద్ వారు నిర్వహించిన రెండవ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో విశేష ప్రతిభను కనబరిచారు. అంబిటస్ ద స్కూల్ నుండి 24 మంది పాల్గొనగా వారిలో 12 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏ ఎస్ ఆర్ ఇంటర్ స్కూల్ ఛాంపియన్షిప్ వారు బహుమతులు, సర్టిఫికెట్లను అంబిటస్ విద్యా సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులు విద్యతోపాటు, క్రీడా రంగాలలో కూడా రాణించాలని అన్నారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో తొలిసారిగా తమ విశేష ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆర్థిక నేరగాడు గౌతమ్ అదానీ ని అరెస్టు చేయాలి....

ఏపీలో ఆదానీ తో కుదుర్చుకున్న అన్ని రకాల చీకటి ఒప్పందాలను రద్దు చేయాలని ధర్నా... సిపిఐ.




**ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్** భారతదేశ పరువు ప్రతిష్ట దిగజార్చి,అంతర్జాతీయంగా ఆర్థిక అక్రమాలకు పాల్పడిన ప్రపంచ ఆర్థిక నేరగాడు గౌతమ్ అదానీ నీ తక్షణమే అరెస్టు చేసి, ఏపీలో అదాని గ్రూప్ తో చేసుకున్న అన్ని రకాల చీకటి ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ సోమవారం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణం లో సిపిఐ పట్టణ సమితి )పట్టణ కార్యదర్శి
జి.రంగన్న, పట్టణసహాయ కార్యదర్శి సమీవుల్లా ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు రాస్తారోకో చేపట్టి, అనంతరం ధర్నా కార్యక్రమం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.
అనంతరం వారు మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) సౌర విద్యుత్ ప్రాజెక్టు పేరుతో అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 6,300 కోట్లు,అమెరికాలోని బ్యాంకులు, అంతర్జాతీయ పెట్టుబడిదారుల నుంచి 1,500 కోట్లు పెట్టుబడి సేకరించిందన్నారు. అమెరికాలో పెట్టుబడులు సేకరించిన కంపెనీలో ఆ దేశంలోని ఫారిన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ ఈ చట్టం ప్రకారం ఏ దేశంలో లంచమిచ్చినా నేరం అవుతుందన్నారు. భారతదేశంలో కేంద్ర పాలిత ప్రాంతంతోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా,ఛత్తీస్గడ్,ఐదు రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్య మంత్రులకు లంచాలు ఇచ్చినట్టు అమెరికా న్యూయార్క్ కోర్టులో కేసు నమోదు చేసి అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందన్నారు. గౌతమ్ అదాని స్వయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ కు 2021 ఆగస్టు 7 తేదీన రూ 1,750 కోట్లు ముడుపులు ముట్టినట్లు నిర్ధారణ అయిందన్నారు. 2016లో ఆదాని సంస్థ 20 మెగావాట్లు ఉండగా, 2018లో 2000 మెగావాట్లు, 2025 నాటికి 25 వేల మెగావాట్లు విస్తరింప చేస్తున్నట్లు ఆయన ప్రకటించడం జరిగిందన్నారు. ఆర్థికపరమైన అరాచకాల్లో షేర్లను పెంచడం జరిగిందన్నారు. ఈ అవినీతిపై అమెరికా న్యూయార్క్ కోర్టులో కేసు పెట్టడం జరిగిందన్నారు. అతనితోపాటు తమ్ముని కుమారుని పైన మొత్తం ఎనిమిది మంది పైన కేసు నమోదు చేశారన్నారు. రెండు లక్షల ,24 వేల కోట్ల రూపాయలు షేర్లు విలువ పడిపోయిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం పరువు ప్రతిష్టను మంటగలిపిన అధానీని తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. ఈ విషయంపై నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించాలన్నారు. ఈ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలనీ,ప్రభుత్వాలు నేర సామ్రాజ్యాన్ని అరికట్టే ప్రయత్నం చేయడం లేదన్నారు. గౌతమ్ ఆదాయాన్ని అరెస్ట్ చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అంతేకాకుండా 2019 -20 మధ్య సెకి ఒప్పందమే గాక రాష్ట్రంలో పంప్డ స్టోరేజ్, విద్యుత్ ప్లాంట్లు, విశాఖలో డేటా సెంటర్ గంగవరం పోర్ట్ వంటి వివిధ ప్రాజెక్టులను అదానీ గ్రూప్ సంస్థలతో నాటి ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని ప్రభుత్వ ఆస్తులను, ప్రజల సంపదను వారికి దారుదత్తం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అదానిపై జాయింట్ పార్లమెంట్ కమిటీతో విచారణ చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బజారి, కెసి జబ్బర్, దాదావలి, తిమ్మ గురుడు, మాలిక్,విజేంద్ర,నరసింహులు, మల్లికార్జున గౌడ్, కాజా, నరసింహ గౌడ్,వీరాంజిగౌడ్ రమేష్,వీరేంద్ర, ఇస్మాయిల్,శంకర్,మద్దిలేటి, నరసింహులు,ఖాజా హుస్సేన్, నభి సాబ్,రాము,గోపాల్, ఖాదర్,సమీర్,విజయ్,శేఖర్ హనుమంతు,జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిగుట్టలో ఏబీవీపీ విద్యా ర్థులు రాస్తారోకో




**యాదగిరి గుట్ట సికే న్యూస్ నవంబర్ 25..**
యాదగిరిగుట్ట అఖల భారత విద్యార్థి పరిషత్ (%ూదీవీూ% ) ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. పెండింగ్లో ఉన్న రూ. 8.700 కోట్ల స్కాలర్ షి ప్ ఫిజు ఒకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులు స్థానిక బస్టాండ్ ముందు ఆందోళన చే శారు,

## కూడా చైర్మన్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి .



**ఎమ్మిగనూరు సి కే న్యూస్** ,కర్నూలు ఎంఆర్సీ కన్వెన్షన్ హాల్ నందు కుడా చైర్మన్ గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరైన కార్యక్రమం లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రసంగిస్తూ, నూతన కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు.

# 'రామానాయుడ'ని ఎప్పుడు వేయించుకుంటావ్ రానా?



రామానాయుడని ఎప్పుడు వేయించుకుంటావ్ రానా? రానా అసలు పేరేంటో తెలుసా? రామానాయుడు. తాతగారైన మూవీ మొఘల్ రామానాయుడు పెద్దకుమారుడు సురేష్ బాబు తొలి కుమారుడు కావడంతో రానాకి తాత పేరు పెట్టారు. కానీ ఆ పేరు ను రానాగా మార్చుకున్నాడు. ఎందుకంటే? అలా పిలుపించుకోవాలంటే రానాకి భయం. అంత గొప్ప లెజెండ్ పేరుతో తనని పిలవడం ఇష్టం లేదని.. తనకి ఆ అర్హత లేదని...ఆ పేరును ఓ బాధ్యతగా భావించి రానాగా మార్చుకున్నాడు. ఈ విషయాన్ని రానా స్వయంగా ఓ సందర్భంలో తెలిపాడు. మరి రానా రామానాయుడిగా మారేది ఎప్పుడు అంటే తాత గారిలా బాగా ఫేమస్ అయిన వేళ అలా మారుతాడేమో. రానా నటుడిగా ఇప్పటికే ఫేమస్. అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తున్నాడు. వైవిధ్యమైన కంటెంట్ ఉన్న సినిమాలు చేయడం అతడి ప్రత్యేకత. అతడు నటించిన %-%ఘాజీ%-% సినిమాకు జాతీయ అవార్డు కూడా వచ్చింది. బాహుబలి సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యాడు. %బాశ్రీంశీ =ఝుఽ% - వాళ్ల ట్యాలెంట్ పై వాళ్లకే నమ్మకం లేదా? కానీ ఇది సరిపోదు. రానా ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. నటుడిగా సోలోగా 500 కోట్లు వసూళ్లు తేగల సామర్థ్యం ఉన్న నటుడు. కానీ ఇంకా అలాంటి ప్రయత్నాలు చేయలేదు. కథలు అనుకుంటున్నాడు గానీ కుదరడం లేదు. అతడి మార్కెట్ సహా చాలా అంశాలు దృష్టిలో పెట్టుకుని చేయాల్సిన సినిమాలు కాబట్టి తొందర పడటం లేదు. అలాగే నిర్మాతగానూ సినిమాలు చేస్తున్నాడు. నవతరం ప్రతిభావంతుల్ని తాతగారి తరహాలోనే ప్రోత్సహించడంలో ముందుంటున్నాడు. ఇతర భాషల చిత్రాల్ని నిర్మాతగా అనువదించి తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నాడు. కానీ తాతగారి పేరు వేసుకోవడానికి ఇది సరిపోదు. నటుడిగా, నిర్మాతగా రానా చేయాల్సింది..సాధించాల్సింది ఇంకా చాలా ఉంది. ముందుగా పాన్ ఇండియాలో అతడు సోలోగా ఫేమస్ అవ్వాలి. నిర్మాతగా అతడు చేసే ప్రయత్నాలనేవి వాటంతటవే పలిస్తాయి. కానీ నటుడిగా మాత్రం తనకు తాను గా ఇంకా ఎదిగి చూపించాలి. అప్పుడే ధైర్యంగా దగ్గుబాటి రామానాయుడు అని టైటిల్స్ కార్డులో వేయించుకోగలడు.



ఈ కృతి శెట్టి చిత్రాలన్నీ ఆధునిక శైలికి సంబంధించినవి



రోష్ని వాలియా యొక్క దుస్తులు ప్రతి ఫ్యాషన్‌స్టార్‌కు అవసరం

## మీనాక్షి చౌదరి.. చూపులతోనే మత్తెక్కించేసింది

టాలీవుడ్‌లో అందాల భామగా పేరు తెచ్చుకున్న మీనాక్షి చౌదరి తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో మోడ్రన్ మరియు ట్రెడిషనల్ లుక్‌లో అదిరిపోయే పోజులిచ్చింది. కాస్తంత దేశీ గాళ్ లుక్‌లో సాంప్రదాయ దుస్తులు ధరించి, ఈ పిక్స్‌తో మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో "%వీఎ ఎవంఱ ర్తుఱతీశ్రీ ఎశీఎవత్%" అంటూ ఈ ఫోటోలను షేర్ చేసింది.ఆమె ఇచ్చిన గ్లామర్ స్టిల్స్ చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మీనాక్షి చౌదరి తన చీరలో పట్టు బంగారంతో కూడిన బ్రైట్గాతో మెరిసిపోతోంది, ఈ ఫోటోలలో ఆమె యొక్క అందం, స్టైల్ హైలెట్ అయ్యాయి. మీనాక్షి కెరీర్ గురించి చెప్పుకుంటే, 2018లో మిస్ గ్రాండ్ ఇండియా కిరీటం గెలుచుకొని, టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మొదటిసారి 'ఇచట వాహనములు నిలుపరాదు' చిత్రంతో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించింది.

ఆ తర్వాత రవితేజ సరసన 'ఖిలాడీ' చిత్రంలో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అలాగే, అడివి శేష్‌తో కలిసి నటించిన 'హిట్ 2' చిత్రం ఆమె నటనా ప్రతిభను మెరిపించింది. ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోల సరసన మంచి ప్రాజెక్టులు చేస్తూ, హీరోయిన్‌గా తన స్థానం పదిలం చేసుకుంటోంది. 'లక్కీ భాస్కర్' చిత్రంలో మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించింది. దీపావళి సందర్భంగా ఈ సినిమా అక్టోబర్ 31న విడుదల కానుంది.ఈ చిత్రంలో మీనాక్షి పాత్రకు మంచి స్కోప్ ఉందని, ఆ పాత్ర ద్వారా ఆమె తన గ్లామర్ తో పాటు నటనలో ప్రతిభను చూపే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ఇటీవల ఆమె చేసిన ఈ ఫోటోషూట్ లో, మీనాక్షి సింపుల్ మరియు ఎలిగెంట్ లుక్‌లో, సాంప్రదాయభారతీయ దుస్తుల్లో కనిపిస్తూ, తన సొగసును అందరి ముందుకు తీసుకువచ్చింది. ఆమె వేసుకున్న లెహంగా, మెరిసే ఆభరణాలు, తన పొడవాటి జుట్టు ఈ ఫోటోలకు మరింత అందం తెచ్చాయి. ఆకర్షణీయమైన చిరునవ్వుతో స్టైలిష్ లుక్స్ ఇచ్చిన ఈ పిక్స్ ఆమె సోషల్ మీడియాలో పెద్ద రచ్చ చేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రమే కాకుండా, సినీ వర్గాలు కూడా ఆమె లుక్ పై ప్రశంసలు కురిపిస్తున్నాయి. గ్లామర్ ప్రపంచంలోనే కాకుండా, మీనాక్షి టాలీవుడ్‌లో తన నటనతోనూ మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. ఈ ఫోటోషూట్ ఆమె అభిమానులకు నిజంగా ఒక ఫుల్ ఫీస్ట్ గా మారింది.

